# పథకాలే గురి "నితన్య సిరి"






- **బరిలో దిగితే బంగారు పథకమే**
- **జాతీయ స్థాయి కరాటే పోటీలలో నితన్య సిరి ప్రతిభ**
- **ఫిదా అయినా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**


**మెదక్ ఆగష్టు 26 (సిరి న్యూస్)** జాతీయ స్థాయి కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచీన నితన్య సిరి ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ త న ఛాంబర్ లో గెలిచిన మెడల్స్ సర్టిఫికెట్లతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలవడం జిల్లాకే గర్వకారణం అని అన్నారు.నితన్య సిరి మెదక్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతూ గురుకుల పాఠశాలలో కరాటే మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్ లో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ కాయ్ జాతీయ స్థాయి కరాటే పోటీలలో నితన్య సిరి ప్రతిభ చాటడం ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలకు గర్వకారణం అని అన్నారు. మెదక్ కు చెందిన నితన్య సిరి కరాటేలో సీనియర్ బ్లాక్ బెల్ట్,గర్ల్స్ విభాగంలో కట, వెపన్స్ విభాగంలో గోల్ మెడల్స్ సాధించి గ్రాండ్ ఛాంపియన్షిప్ ట్రోఫీ కైవసం చేసుకోవడం అంతేకాకుండా ఉత్తమ రెఫ్రీగా కూడా నితిన్య సిరి నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇండియా సీనియర్ గ్రాండ్ మాస్టర్ రవీంద్ర కుమార్ గత 8 సంవత్సరాలుగా స్థానిక కరాటే మాస్టర్ నగేష్ మల్లూరి వద్ద శిక్షణ పొందినందుకు జిల్లా కలెక్టర్ ఎంతగానో వారిని ప్రశంసించారు.ఇలాంటి ఆడపిల్లలే మనకు కావాలని కొనియాడారు. 11 బంగారు పథకాలు, అంతర్జాతీయ బంగారు పథకాలు,రెండు చాంపియన్షిప్స్ అందుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియా సీనియర్ గ్రాండ్ మాస్టర్ రవీంద్ర కుమార్,నగేష్ మల్లూరి,తల్లిదండ్రులు నామ కృష్ణ-కీర్తినేత తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌కు సన్మానం



**సదాశివపేట. ఆగస్టు 26. (సిరి న్యూస్) :** నూతన కమిషనర్ ను కలిసిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్. సదాశివపేట మున్సిపాలిటీకి నూతనంగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ శివాజీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, తాజా మాజా కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి, సత్యనారాయణ, ఇంద్ర మోహన్ గౌడ్, సాతాను శ్రీశైలం, మాజి కోఆప్షన్ సభ్యుడు కోడూరు అంజయ్య , టిఆర్ఎస్ నాయకులు వీరేశం, మొబీన్ , నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత తనిఖీలు..



**చిలిపిచెడ్, ఆగస్టు 26 (సిరి న్యూస్) :** వినాయక చవితి పండుగ వేడుకలు గణేశ్ నవరాత్రుల ఉత్సాహలు సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల,శాంతిభద్రత వ్యవసల పర్యవేక్షణ చిలిపిచెడ్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.మెదక్ జిల్లా పోలీస్ ఉన్నత అధికారి డి వి శ్రీనివాస్ ఆదేశాలతో మండలంలో ఉన్న దేవాలయాలు ప్రధాన కూడళ్లు,రద్దీ ప్రాంతాలు, బస్ స్టాండ్లు, ముక్యమైన ఆద్యాత్మిక ప్రాంతాలలో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సహకారంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. పండగలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటన్నారు. అసాంఘిక శక్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఉన్నా వెంటనే గుర్తించేలా పర్యవేక్షణ చేపట్టారు.అలాగే గంజాయి, మాదక ద్రవ్యాలు నిషేధిత పదార్థాల రవాణా, విక్రయం, వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమానీత ప్రాంతాలను తనిఖీ చేసి ప్రత్యేక దృష్టి సారించామని పండుగను ప్రజలు యువకులు ప్రశాంత,శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా, అసాంఘిక కార్యకలాపాలు పాల్పడిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్, డయల్-100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.



## చేపల వేటకు వెళ్లి.. శవమై లభ్యం..

**కొల్చారం సెప్టెంబర్ 26 ( సిరి న్యూస్) :** వారం రోజుల క్రితం చాపల వేటకు వెళ్లి మృతి చెందిన ఘటన కొల్చారం మండల పరిధిలోని కోనాపూర్ మంజీరా నది ప్రవాహంలో లభ్యమైంది మృతి చెందిన వ్యక్తి ఎనగండ్ల గ్రామానికి చెందిన దుర్గేష్ 30 ఈనెల 17వ తారీఖున చేపల వేట కోసం వెళ్లి ఇంటికి రాక పోవడంతో బంధువుల దగ్గర స్నేహితుల దగ్గర వెతికిన ఆచూకీ లభ్యం కాక పోవడంతో మంగళవారం ఉదయం ఇదే మండల పరిధిలోని కోనాపూర్ గ్రామ మృతదేహం లభ్యమైనట్లు స్థానిక గ్రామస్తులు తెలపడంతో మృతునికి భార్య శైలజ ఇద్దరు కుమారులు వృద్ధులైన తల్లిదండ్రులు ఉన్నట్లు కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి శవాన్ని పోస్టుమార్టం నిర్వహిస్తున్నామని అన్నారు.

## మట్టి వినాయకుని పూజిద్దాం

- **ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి**



**శివంపేట్ ఆగస్టు 26 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామ వాస్తవ్యులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా తన సొంత నిధులతో గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి మట్టి వినాయకుల ప్రతిమలను గ్రామ ప్రజలకు అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా సుమారుగా 500 మట్టి విగ్రహాలను తయారు చేయించి గ్రామస్తులకు అందించడానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం, పాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకులను ప్రతిమలను వాడం వల్ల చెరువులో నిమజ్జనం చేయడంతో చెరువులో ఉండే చాపలు, నీరు కలుషితమై, అనేక వ్యాధులకు దారి తీస్తాయని, పర్యావరణం కలుషితం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మట్టి వినాయకుని పూజించే మొదటి పూజ్యుడైన వినాయకుని ఆశీస్సులు మన అందరి పై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మట్టి వినాయకుల ప్రతిమలను పంచునటువంటి శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా గారిని శాలువతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఆధ్యాత్మిక, దేవచింతన కార్యక్రమాలను నిర్వహించడంలో శ్రీనివాస్ గుప్తా ముందుంటారని వారు అన్నారు. భవిష్యత్ రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను ఇలాగే కొనసాగించాలని శ్రీనివాస్ గుప్తాను అభినందించడం జరిగింది. అలాగే శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ దొంతి గ్రామంలోని ప్రధాన రహదారిని బాగు చేయాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది. రోడ్డు విషయంపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే రోడ్డు బాగు చేయిస్తానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, గొర్రె వెంకటరెడ్డి, దొంతి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు లాయక్, వంజరి రాహుల్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం




**చేగుంట ఆగస్ట్ 26,సిరి న్యూస్:** చేగుంట మండల సమైక్య 17వ సర్వ సభ్య సమావేశం మండల ఎంపీడీవో చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సమావేశానికి డి ఆర్ డి ఓ, హాజరై గత సంవత్సరంలో సాధించిన విజయల గురించి, ఈ సంవత్సరంలో సాధించవలసిన లక్ష్యాల గురించి చర్చించడం జరిగింది, ఈ సమావేశానికి డిఆర్డిఓ, ఎంపీడీవో, ఏపిఎం, సీసీలు, వివోఏలు , వివిధ గ్రామ సమైక్య అధ్యక్షులు, మండలాధ్యక్షులు, పాల్గొనడం జరిగింది